# ప్రాథమికం

## పాఠశాల విద్యపై ఆలోచనలు



చుక్కా రామయ్య

# ప్రాథమికం

## పాఠశాల విద్యపై ఆలోచనలు


**చుక్కా రామయ్య**

సంపాదకుడు

**జూలూరు గౌరీశంకర్**

# ప్రాథమికం
## ప్రాథమిక విద్యపై ఆలోచనలు
## చుక్కా రామయ్య

ప్రచురణ కాలం : 2009

© : రామయ్య విద్యాపీఠం

ప్రతులకు : రాష్ట్రంలోని అన్ని పెద్ద పుస్తకాల షాపుల్లో

**జూలూరు గౌరీశంకర్**
జర్నలిస్ట్, సంపాదకుడు,
1-8-702/33/20ఎ
పద్మాకాలనీ, నల్లకుంట,
హైదరాబాద్-500 044

వెల : **రు. 60/-**

కవర్ డిజైన్ : ఏలె లక్ష్మణ్

కంపోజింగ్ : ఫాంట్‌లైన్ గ్రాఫిక్స్,
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-44
ఫోన్ : 27660000

ముద్రణ : విప్లవ కంప్యూటర్ సర్వీసెస్
(డిజైనర్స్ అండ్ మల్టీకలర్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్)
నల్లకుంట, హైదరాబాద్-44 ఫోన్ : 27676910

# విషయ సూచిక


గురుసృష్టి .......................... 7
ఉత్ప్రేరకత .......................... 9
బోధన ........................... 12
బోధనలో ఉత్సాహం ........... 14
రెండవ పాఠం .................. 16
ప్రశ్నింపనివ్వండి ................ 19
అనుభవమే జ్ఞానం.............. 22
టీచింగ్ ఈజ్ ఏ ఫ్యాషన్....... 25
విజ్ఞానం విద్వత్తు................ 28
ఆలోచనల అడుగులు .......... 30
అదే వెన్నెముక .................. 33
వసతులు వెతకాలి.............. 36
బహుజన ఆశ్రమబడులు....... 39
ఎన్నెన్నో అగాధాలు ............. 42
ఇంటి భాష ...................... 45
ఆ గోడలను నిలబెట్టాలి ........ 48
ఇది సరైందేనా? ................. 50
3 పాఠాలు ...................... 54
రోగమొకటైతే.. .................. 57
సైన్స్ ఫేరంటే? .................. 60
ఆర్థిక సంక్షోభం ................. 63
సాంస్కృతిక వారధి ............ 66
మీడియం క్రీనీడలు ............. 68
ఇదే పునాది ...................... 72
ఇదే కీలకం ...................... 74
మూల్యాంకనం .................. 76
పరీక్షల ఒత్తిడి వెనుక ........... 78
ఇంగ్లీషుపై మోజు ఎందుకంటే? 81
పోటీ పరీక్షలు ................... 84
నన్ను బడిలోకి రానివ్వలేదు.... 86
పేదరికమే డ్రాప్ అవుట్........ 88
పిల్లలే పాఠ్యాంశాలు............ 91
'ఛ' కప్పే విజ్ఞాన సర్వస్వం..... 94
గురి తప్పుతున్న లక్ష్యం ....... 97
అంకెల రంకెలు............... 100
స్కూళ్ళే అభివృద్ధి మొక్కలు ... 103
పరీక్షలకు ముందు ........... 106

# గురు సృష్టి

గురుబ్రహ్మ అంటూ గురువుకు బ్రహ్మతో సమాన హోదా ఇచ్చారు. అంటే గురువుని బ్రహ్మలా పూజించాలని అర్థం కాదు. బ్రహ్మ మాదిరిగా గురువు కూడా సృజనశీలి అని భావం. హిందూ విశ్వాసాల ప్రకారం బ్రహ్మను సృష్టికర్తగా భావిస్తారు. అలాగే గురువు కూడా నూతన సృజనను చేస్తారు. అందుకే గురువును బ్రహ్మతో పోల్చారు.

సాధారణంగా ఉపాధ్యాయుడు తాను బోధించే పిల్లలకు విషయ అవగాహన కావాలని తపన పడతారు. ఆ క్రమంలో అతడు సృజనశీలి అవుతాడు. ఉపాధ్యాయుడు విద్యార్థి స్థాయికి దిగి పాఠ్యబోధన చేస్తాడు. నాలుగైదేళ్ల నుంచి విద్యార్థి వయస్సుకు తగ్గట్టు, అలాగే అతడి సామాజిక నేపథ్యాన్ని బట్టి కొన్ని సన్నివేశాలను సృష్టించి మరీ విషయాన్ని సమర్థంగా చెబుతారు. ఉదాహరణకు గణితంలో చక్రవడ్డీ అనే కాన్సెప్ట్‌ను విద్యార్థికి అవగతం చేయడం ఉపాధ్యాయునికి కొంత కష్టతరమైంది. అందుకే దానికోసం మేము ఒక చిన్న రూపకం (నాటకం) రూపొందించాం. దీనిలో ఒక షావుకారు, మరొక బక్క చిక్కిన రైతు అనే రెండు పాత్రలు ఉంటాయి. రైతు వెళ్ళి షావుకారుని తన కూతురు పెళ్లి కోసం వెయ్యి రూపాయలు అప్పు అడుగుతాడు. ఆర్నెల్ల తరువాత పంట మీద వచ్చిన డబ్బుతో వడ్డీ సహా రుణం చెల్లిస్తానంటాడు. ఆర్నెల్లు అయినా అప్పు తీర్చలేకపోవడంతో షావుకారు రైతు ఇంటికి వెళ్లి అడుగుతాడు. అనుకున్న దిగుబడి రాకపోవడంతో అప్పు తీర్చలేకపోయానని, వచ్చే పంట సమయానికి తప్పక చెల్లిస్తానని రైతు ప్రాధేయపడతాడు. షావుకారు కరుణించినట్టు నటిస్తూ నెలకు వందకు రెండు రూపాయల వడ్డీ చొప్పున ఆరు నెలలకు 120 రూపాయలు అసలు వెయ్యి రూపాయలతో కలిపి 1120 రూపాయలు అయినందున పాత రుణాన్ని చింపివేసి 1120 రూపాయలు బాకీ ఉన్నట్టు మరో పత్రం రాసిస్తాడు. ఇక ఆపై 1120 రూపాయలకు నెలకు వందకు రెండు రూపాయల చొప్పున మళ్ళీ వడ్డీ లెక్కకడతాడు. అంటే అసలుకు

వడ్డీని కలిపి దానిని మరో అసలు చేసి దానికి మళ్లీ వడ్డీ వేయడాన్నే చక్రవడ్డీ అంటారు అన్న కాన్సెప్ట్‌ను షావుకారు రైతు రూపకం ద్వారా విద్యార్థి మనసులో నాటుకునేలా చేస్తాం. ఈ తరహా మాధ్యమం వల్ల రెండు ప్రయోజనలున్నాయి. క్లిష్టతరమైన కాన్సెప్ట్‌ను సులభతరంగా అర్థమయ్యేలా చేయడం మొదటి ప్రయోజనం. ఆనాటి సాంఘిక పరిస్థితులు ఆర్థికంగా బలహీనులను, సమాజంలోని షావుకారు దోచుకుంటున్న వైనాన్ని పిల్లలకు అర్థమయ్యేలా చేయడం రెండో ప్రయోజనం. ఈ విధమైన సృజనాత్మకతను ఉపాధ్యాయుడు చూపడం వల్ల ఒకే సమయంలో రెండు వేర్వేరు సబ్జెక్టులను నేర్పినట్టవుతుంది.

ఉపాధ్యాయునికి సృజనాత్మక సామర్థ్యం ఎలా వస్తుందన్న సందేహం కలుగుతుంది. తాను బోధించే సబ్జెక్టుపై అద్వితీయ ప్రేమ, లోతైన అవగాహన ఉన్నప్పుడు ఉపాధ్యాయుడికి దీనిని విద్యార్థికి ఎలా బోధించాలన్న దిశగా ఆలోచనలు కేంద్రీకృతమవుతాయి. ఒక కటకాన్ని సూర్యకిరణాలకు అడ్డంగా పెడితే కిరణాలన్నీ ఒకచోట కేంద్రీకృతమై ఎలాగైతే జ్వలిస్తుందో ఆ విధంగా ఉపాధ్యాయుడి ఆలోచనల మధనం నుంచి సృజనాత్మక బోధన విధానాలు బహిర్గతమవుతాయి. ఒక ఉపాధ్యాయుడికి మాత్రమే కాదు ఏ రంగంలో నిపుణుడికైనా ఇదే సూత్రం వర్తిస్తుంది.

ఉపాధ్యాయుడు ముఖ్యంగా గణిత, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల సృజనాత్మకత వేరుగా ఉంటుంది. ఇద్దరూ ఊహ ద్వారానే ముందుకు సాగుతారు. భౌతికశాస్త్ర బోధకుడు ఒక ప్రయోగం చేసి దాని ద్వారా వచ్చిన ఫలితం ఆధారంగా డేటా సేకరించి అప్పుడు దానిని సాధారణీకరణ చేస్తాడు. దీనినే శాస్త్రీయ దృక్పథం అంటారు. అదే గణిత బోధకుడు తొలి దశలోనే ఫలితాన్ని ఊహిస్తాడు. ఆ ఫలిత సాధనకు నిబంధనలు రూపొందించి ఆపై రుజువులతో సహా నిరూపిస్తాడు. గొప్ప గొప్ప గణిత మేధావులు చేసిన ఊహలను ఇప్పటి వరకు మనం రుజువు చేయలేకపోయాం. గణిత మేధావి రామానుజం వెల్లడించిన చాలా విషయాలకు ఇప్పటివరకు పరిష్కారం కనుగొనలేకపోయాం. మొత్తం మీద సబ్జెక్టులో పట్టు ఉంటే సృజనాత్మకత చూపే సామర్థ్యం ఏర్పడుతుంది.

ఉపాధ్యాయుడు ఎంతగా సృజనశీలి అయితే అంతగా బోధన పండుతుంది. బోధన సమర్థంగా చేయాలంటే ఉపాధ్యాయుడు సృజనాత్మకతను అలవర్చుకోవాలి. చెప్పే సబ్జెక్టు, విద్యార్థి స్థాయిని బట్టి సందర్భాలను, సన్నివేశాలను సృష్టించి బోధనను ఫలవంతం చేస్తాడు. అందువల్లే ఉపాధ్యాయుడిని సృష్టికర్త అయిన బ్రహ్మతో పోల్చారు.

## ఉత్ప్రేరకత

**కా**లం మారింది. మార్పులు వేగంగా జరుగుతున్నాయి. ప్రపంచం ముందు కొత్త సవాళ్లు ముందుకొస్తున్నాయి. జ్ఞానమే ప్రపంచాన్ని నడిపిస్తున్న ఈ సందర్భంలో చదువు ఎలా ఉండాలి? విద్యకు సంబంధించిన మార్పులు కాలం కంటే వేగంగా జరగాలి. కాలానికి జ్ఞానమే కళ్లెం వేయగలుగు తుందన్నది సత్యం. 21 వ శతాబ్దంలో చదువుకు సంబంధించి ఏఏ నైపుణ్యాలు పిల్లలు నేర్చుకోవాలి? ఎలా నేర్పాలి? లేదా అవి ఎలా ఉండాలి? ఇది నేడు అందరిముందున్న ప్రశ్న. ఈ దిశగానే మొత్తం విద్యారంగం ఆలోచనలు చేస్తుంది. విద్యారంగంలో వున్న నిపుణులు దీనిపై దృష్టి పెట్టారు.దీనిపై మేధావులు మేధోమధనం చేస్తున్నారు.

అటెన్షన్ అంటే ఏమిటి? దాన్ని ఎలా తీసుకువస్తాం. ఎక్సైట్‌మెంటు? క్లాసులో పిల్లవానికి ఒక విషయం అర్థమైనప్పుడు ఎలా ఉంటాడు? దాన్నేమంటాం? సంతోషానికి, ఎక్సైట్‌మెంటుకు తేడా ఉంటుంది. పిల్లవాళ్ళకు కొత్త బట్టలు కట్టిస్తే సంతోషంగా ఉంటారు. కొత్తదనం జూసినపుడు సంతోషిస్తారు. మంచి దృశ్యం కనపడితే సంతోషం. ఎక్సైట్‌మెంటు అంటే అది కాదు. పాఠం అర్థమైతే కొత్త విషయాన్ని కనుకున్నానన్న భావన వస్తుంది. అది లోపలినుంచి పుట్టుకొస్తుంది. దాంతో పిల్లలు పక పక నవ్వరు. పక పకనవ్వేది సంతోషం వచ్చినప్పుడే తనకు తానే పులకరింపుకు లోనవుతాడు. అదొక శక్తిని ఇస్తుంది. అదే ఉత్సాహం. స్ఫూర్తి. అదే తరగతి గదిలో ఒక కథ చెప్పో, హాస్యం పండించో పిల్లలను సంతోషపెట్టవచ్చును. టీచర్ ఒక పాఠం చెబుతాడు. పిల్లవాళ్లు ఒక్కొక్కరు ఒక్కొక్కరకంగా అర్థం చేసుకుంటారు. పిల్లవానికి పాఠం అర్థమైతే ఎగ్జైట్‌మెంటుకు గురవుతాడు. టీచర్ చెప్పిన ఒక లెక్క ఇస్తాడు. దాన్ని ఒక పద్ధతి ద్వారా చేస్తారు. దాన్ని టీచర్ బాగుంటుందని అంటాడు. దాన్ని ఎక్సైట్‌మెంటు అంటాం. కనుగొన్న భావన అతనిలో ఉంటుంది. ఉపాధ్యాయుని పాఠం అందరినీ ఒకేరకంగా ప్రభావితం చేయదు. ఒక్కొక్కరిని ఒక్కొక్క రకంగా ప్రభావితం చేస్తుంది.

మా అబ్బాయి అచ్చు కారు నడుపుతున్నప్పుడు ఒక శబ్దం అవుతుంటే మా అచ్చు కొడుకుకి అదొక ఒక కొత్త విషయాన్ని కనుకున్న ఫీలింగ్ కలిగింది. ఇది ఆ పిల్లవానిలో చూశాను. ఇది లోపలి నుంచి వస్తుంది. అది వాళ్ళ వాళ్ళ ఇన్వాల్‌మెంట్లను బట్టి వుంటుంది. తరగతి గదిలో ఒకరికి పాఠం అసలే రాదు. కొందరికి అర్థంకాదు. ఒకరికి బాగా వస్తుంది. ఆ ఎక్సైట్‌మెంటుతో వచ్చే శక్తితో ఇంటికి పోయి ఇతరులకు చెప్పవచ్చును. తనలో కలిగిన ఆ ప్రేరణను ఆ వెలుగుకు పిల్లలు ఇంటి దగ్గర వెలిగించవచ్చును. టీచర్ చేయవలసిన పని పిల్లలకు ఎక్సైట్‌మెంటు కలిగించాలి. టీచరుకు కూడా తాను పిల్లలకు ఎక్సైట్‌మెంటు కలిగించానని తెలియదు. తనకు అర్థమయినప్పుడే ఆ విద్యార్థి స్ఫూర్తి పొందుతాడు. కేవలం టీచర్ చెప్పటం వల్లనే కాదు. ఒక కవి రాసిన పంక్తులకు, పద్యానికి పిల్లవాడు ఇన్‌స్పైర్ అవుతాడు. ఎక్సైట్‌మెంటుకు లోనవుతాడు. ఒక కొత్త విషయం ఆవిష్కరిస్తే ఎక్సైట్‌మెంటుకు గురవుతాడు.

చెకుముకి రాళ్ళు తీసుకుని రాపిడిచేస్తే వచ్చే నిప్పును చూసినప్పుడు వచ్చేది ఎక్సైట్‌మెంటు. ఎప్పుడైతే నీళ్లలోకి దూకగానే తాను తేలికయిపోవటం గమనించాడో ఆర్కిమేడిస్ 'యురేకా' 'యురేకా' అంటూ బజారులో పరుగెత్తాడు. నీళ్లలో ఒక వస్తువు వేస్తే అది కొంత భారాన్ని పోగొట్టుకుంటుంది. ఆ భారం బరువు ఎలా తగ్గిందో నేను కనుక్కున్నాను అని ఆర్కిమేడిస్ అరుచుకుంటూ పోయాడు.

కొంత నీరును తన ఘనపరిమాణంతో నీటిని కదిలిస్తుంది. అదే స్థాయిలో అంత మేరకు కొంత భారం కూడా పోతుంది. అది అప్పటి వరకు ఎవరికీ తెలియదు. దాన్ని ఆర్కిమేడిస్ కనుక్కున్నాడు. దాన్ని ఎక్సైట్‌మెంటు అంటారు. ఒక్కొక్క మనిషికి ఒక్కొక్క రకమైన ఎక్సైట్‌మెంటు వస్తుంది. ఒక కవి అనుకోకుండా స్పందించి, తన యొక్క కాల్పనిక శక్తి, క్రియేటివిటీయే మెదడుపై కదలికలను తెస్తుంది. నీటిలో పడ్డప్పుడు వస్తువు ఘనపరిమాణంలో మార్పుల లాగే మా కాపు రాజయ్య క్రియాశీలకంగా ఒక బొమ్మను వేసినప్పుడు తనకు తానే సంతోషపడతాడు. అది క్లాస్‌రూం కావచ్చు. ఒక నవల కావచ్చు. అది ఒక కథ కావచ్చు. ఒక విషయం తనకు అవగాహన అవుతుంటే, అది మెదడుపై కొత్త కదలికలను తీసుకువస్తుంది.

టీచర్ గొప్ప పరిశోధకుడు కాకపోవచ్చును. ఆ పరిశోధనలు అందించిన వెలుగులను పిల్లలకు చూపుతాడు. ఆ పరిశోధనల ఫలాలను క్లాసురూంలో విప్పుతుంటే పిల్లలకు

దాని ద్వారా ఎక్సైట్‌మెంటు కలగాలి. అది పిల్లల అనుభూతి తప్ప ఉపాధ్యాయునికి సంబంధించింది కాదు. కొంత మంది వ్యక్తులను చూడగానే కదలిక వస్తుంది. టీచరును చూడగానే తరగతి గది అంతా చార్జ్ అవుతుంది. ఫలానా వ్యక్తికి గ్లామర్ ఉందంటారు. అతనిని చూడగానే ఒకరకమైన కదలిక రావాలి. అది అతని ఆకారం వల్ల వచ్చింది కాదు. ఉపాధ్యాయుడు తాను చేసిన త్యాగం వల్ల అతనికి గ్లామర్ వస్తుంది. హెడ్‌మాష్టర్ రాగానే స్కూలు మొత్తానికి ఒక ఉత్సాహం వస్తుంది. క్లాసులో ఉత్సాహం ప్రధానం. ఎక్సైట్‌మెంటు. అది పిల్లల్లో తీసుకురావాలి. దీన్ని రగిలించాలి.

టీచర్ చెప్పింది కనపడదు. ఆ వెలుగులు పిల్లల్లో కనపడతాయి. పిల్లవాడు పరిశోధకుడు కావాలంటూ చిన్నప్పటినుంచి క్లాసురూంలో ఎక్సైట్ చేయగలిగితే సరిపోతుంది.

బో
ధ
న

**బో**ధన అంటే ఏమిటి? అభ్యసనం అంటే ఏమిటి? పద్ధతి అంటే ఏమిటి? దీనికి మూలం అయిన ప్రశ్న-శిశువుకు విద్య ఎందుకు నేర్పాలి?

శిశువులో పరిపూర్ణ వికాసాన్ని తీసుకురావడమే విద్య ఆదర్శం. మరికొంచెం విడమర్చి చెప్పాలంటే విద్యార్థి ప్రవర్తనలో కోరిన రీతిలో మార్పులు లేక సంస్కరణలను తీసుకురావడమే కదా విద్య లక్ష్యం. ఏదైనా లక్ష్యాన్ని సాధించాలంటే సరైన సాధనాలు కావాలి. సాధనం లేకుండా ఏ లక్ష్యాన్నీ సాధించలేము. విద్యార్థి ప్రవర్తనలో మార్పులు కోరిన రీతిలోనే తీసుకురావాలనే లక్ష్యాన్ని సాధించడానికి విద్య అనేది ఒక ముఖ్య సాధనం.

విద్యలో ఇమిడి ఉన్న వివిధ శాస్త్రాలు దేనికదే నిర్దేశించబడిన లక్ష్యాలను సక్రమంగా సాధించినట్లయితే విద్య లక్ష్యం సాధించబడుతుంది. ఈ శాస్త్రాల్లో ఏ శాస్త్రమైనా తనకు నిర్దేశించిన లక్ష్యాలను సరిగా సాధించకపోతే విద్యాలక్ష్య సాధన సంపూర్ణమే కాదు.

## బోధన అంటే?

ఇంగ్లీషు విద్యావేత్తల దృష్టిలో బోధన అనేది మరో వ్యక్తి అభ్యసించేందుకు సహాయపడే కళ. సమాచారాన్ని సరైన పరిస్థితులను, నియమాలు, క్రియాత్మలను సమకూర్చడం ద్వారా బోధన ఆ వ్యక్తి అభ్యసించడానికి కావల్సిన సహాయాన్ని అందిస్తుంది. ఇంకోవిధంగా చెప్పాలంటే బోధన అనేది ఎక్కువ పరిపక్వత చెందిన వ్యక్తి, తక్కువ పరిపక్వత చెందిన వ్యక్తికి మధ్యన జరిగే పరస్పర చర్య. బ్రుబేకర్ అనే ఆయన బోధనను ఈ విధంగా వివరించాడు. బోధన ఒక పరిస్థితిని ఏర్పాటు చేస్తుంది. ఆ పరిస్థితిలో కొన్ని ఖాళీలు లేదా అవరోధాలు ఉంటాయి. ఈ అవరోధాలను అధిగమించాలనే ప్రయత్నం చేసినపుడు వ్యక్తి అభ్యసిస్తాడు. ఇ.ఎల్. థారన్‌డైక్ దృష్టిలో బోధన అంటే-కోరిన బంధాలు నెలకొల్పి అవి సంతృప్తి కలిగేలా చేసే పరిస్థితిని ఏర్పాటు చేయడమే బోధన అని చెప్పాడు.

## అభ్యసనం అంటే?

జీవులు పుట్టుకతోనే సహజాతాలు, ప్రతిప్రక్రియల వంటి ప్రతిస్పందనలను కలిగి ఉంటాయి. ఈ సహజాతాలు, ప్రతిక్రియలు ఆ జీవి నేర్చుకోవడం వల్ల గాక, పుట్టుకతోనే ఏర్పడి ఉంటాయి. కాని ఆ జీవి మరికొన్ని ఇతర ప్రతిస్పందనలను సంపాదించుకుంటుంది. ఇవి ఆ జీవిలో పుట్టుకతో ఏర్పడి ఉండవు. అంటే ఆ జీవి వాటిని అభ్యసనం ద్వారా సంపాదిస్తుంది. దీనిని బట్టి మన చుట్టూ ప్రపంచంలో మనం చేసే పనులు, పరిశీలనల వల్ల ఇంచుమించు శాశ్వతంగా సంస్కరించబడే ప్రకియే అభ్యసనం అని చెప్పాలి అని మన్ నిర్వచించారు. కోలిస్నిక్ ప్రకారం-సూక్ష్మంగా చెప్పాలంటే ఒక వ్యక్తి జ్ఞానాన్ని, నైపుణ్యాలను, వైఖరులను, చింతనా పద్ధతులను సంపాదిస్తూ, ధారణ చేస్తూ వినియోగిస్తున్నప్పుడు అతని ప్రవర్తన ఏ క్రియ ద్వారా సంస్కరించబడుతుందో ఆ ప్రక్రియనే అభ్యసనం అంటారు. ఒక వ్యక్తి ప్రవర్తనలో ఆ మార్పులేక సంస్కరణ జరిగినపుడు ఆ వ్యక్తి అభ్యసించేడు అని అంటాం. ఆ వ్యక్తి ప్రవర్తనలో ఆ మార్పును లేక సంస్కరణను తీసుకుని వచ్చే ప్రక్రియనే బోధన అంటాం. బోధన ఉద్దీపన అయితే అభ్యసనం ప్రతిస్పందన అవుతుంది. పెరుగుతున్న వ్యక్తికి, మారుతున్న క్షేత్రానికి మధ్య జరిగే గతిశీల పరస్పర చర్యయే అభ్యసనం. బోధన-అభ్యసనం అనే ఈ రెండూ పరస్పర సహకారాన్ని అందజేసుకునే ప్రక్రియలు. ఇపుడు ఎంత వద్దనుకున్నా నేటి బోధన చాలా భాగం ఉపన్యాసపద్ధతిలోనే జరుగుతోంది. కొన్ని చోట్ల ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలో జరుగుతోంది. మరికొన్ని చోట్ల అన్వేషణా పద్ధతిలో బోధన జరుగుతోంది. సమస్యాపద్ధతి, ప్రకల్పనా పద్ధతి, ప్రయోగశాలా పద్ధతి, నియోజన పద్ధతిలో కూడా బోధన జరుగుతుంది. అయితే ఆధునిక పద్ధతులు, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం, ఐటి, ఐటిఇఎస్‌లు అందుబాటులోకి వచ్చాక అభ్యసన, బోధన పద్ధతుల్లో ఎంతో మార్పు వచ్చింది.

## బోధనలో ఉత్సాహం

ఏ రంగంలోనైనా వృత్తి నైపుణ్యం పెరగాలంటే ఉండాల్సింది ఉత్సాహం. ఇందుకు బోధన రంగం మినహాయింపు కాదు. బోధన రంగంలో కీలక భూమిక పోషించే ఉపాధ్యాయుడికి ఉత్సాహం ఉంటేనే వృత్తి నైపుణ్యం పెరుగుతుంది. ఉపాధ్యాయుల్లో మూడు కోవలకు చెందిన వారుంటారు. నిర్లిప్తంగా పాఠాలు చెప్పేవారు, సంతోషంగా ఉపాధ్యాయ బాధ్యతలు పోషించే వారు, ఉత్సాహంగా వృత్తి బాధ్యతలు నిర్వర్తించేవారు. వీరిలో మొదటికోవకు చెందిన, నిస్తేజంగా పాఠాలు చెప్పేవారు విద్యార్థులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతారు. ఇక సంతోషంగా పాఠాలు చెప్పేవారు బోధనను నల్లేరుపై బండిలా నడిపేస్తారు కానీ, విద్యార్థులపై పెద్దగా ప్రభావం చూపలేరు. ఇందులో చివరిదైన ఉత్సాహం బోధనను ఫలవంతం చేస్తుంది. అయితే, ఉత్సాహంతో బోధించడం ఎలాగన్న ప్రశ్న ఇక్కడ ఉదయిస్తుంది. నేను ఉపాధ్యాయ వృత్తిలో చేరిన కొత్తల్లో క్లాస్‌లోకి వెళ్లగానే ఆ రోజు చెప్పాల్సిన పాఠం బోధించి ఒక సమస్య ఇచ్చేవాడిని. విద్యార్థులు చేస్తుంటే నేను వెళ్ళి మౌనంగా కూర్చునేవాడిని. ఒకరోజు మా సీనియర్ ఉపాధ్యాయులొకరు దీనిని చూసి 'అలా కూర్చున్నావేమిటని' అడిగారు? పాఠం చెప్పి కూర్చున్నాను. ఇంకా ఏం చేయాలని ఎదురు అడిగాను. దానికి ఆయన నవ్వి ఇలా అన్నారు. 'నువ్వు అలా కూర్చుంటే విద్యార్థులకు ఏం ఉత్సాహం ఉంటుంది? పైగా వారికి వచ్చే సందేహాలు నీకెలా తెలుస్తాయి? చాలామంది విద్యార్థులు అసలు తమ సందేహాలను ఉపాధ్యాయులతో చెప్పుకోరు. దీనివల్ల తాము టీచర్ చేసినట్టుగానే చేయాలని లేకపోతే అది సరైన విధానం కాదని భావిస్తారు. అలా కాకుండా నువ్వు విద్యార్థుల మధ్య తిరుగుతూ ఒక్కొక్కరు ఏ మార్గం ద్వారా వచ్చిన సమస్యను సాధిస్తున్నారో తెలుసుకుంటూ సహకరించాలి. దానివల్ల విద్యార్థి ఉపాధ్యాయుడి పట్ల ఆకర్షితుడవుతాడు. టీచర్ తాను చెప్పిందే వేదంగా

భావించకుండా విద్యార్థిగా తాను ఎంచుకున్న మార్గాన్ని కూడా ఆమోదిస్తున్నారని తెలియడంతో విద్యార్థి స్ఫూర్తి పొందుతాడు' అని ఆ సీనియర్ ఉపాధ్యాయుడు విశదీకరించడంతో నాకు జ్ఞానోదయం అయినట్లయింది. నేను ఈ విధమైన బోధననే అలవాటు చేసుకున్నాను. అదెంత 'ఉత్సాహభరితమో' నాకు తరువాత తెలిసి వచ్చింది.

ఉత్సాహభరితంగా ఉంటేనే బోధన ఇటు ఉపాధ్యాయుడికి, అటు విద్యార్థికి ఫలప్రదంగా ఉంటుంది. ఉపాధ్యాయుడికి ఉత్సాహభరితంగా ఉండాలంటే ముందుగా తాను ఆ రోజు చెప్పబోయే పాఠాన్ని ప్రణాళిక చేసుకోవాలి, దాని గురించి ఆలోచించాలి. కేవలం పాఠం పరిధిలోనే ఉండకుండా దాని నేపథ్యం, ఇప్పటి స్థితిగతుల గురించి తెలుసుకోవాలి. ఇంకా ఆ అంశం గురించి తార్కికంగా ఆలోచించాలి. వీలైతే దానికి దృశ్యరూపం ఇచ్చేందుకు ప్రయత్నించాలి. ఇంత కసరత్తు చేస్తే అప్పుడు ఉపాధ్యాయుడికి పాఠం చెప్పాలన్న ఉత్సాహం అపారంగా ఏర్పడుతుంది. ఆ పాఠం విన్న అనంతరం విద్యార్థికి ఉత్పన్నమయ్యే సందేహాలకు తగిన జవాబులు ఇచ్చేలా సంసిద్ధం కావాలి. అలాగే విద్యార్థి ఇదే సమయంలో చెప్పబోయే అంశాన్ని పాఠ్యపుస్తకం ద్వారా తెలుసుకోవాలి. ఇంకా అదనపు సమాచారాన్ని ఇతరత్రా మార్గాల ద్వారా సేకరించాలి. ఉపాధ్యాయుడిని అడగాల్సిన ప్రశ్నలనూ సిద్ధం చేసుకోవాలి. ఆపై బోధన ప్రారంభమైన తరువాత ఇరువురికీ ఉత్సాహభరితంగా ఉంటుంది. అలాగే ఉపాధ్యాయుడు తాను పాఠం చెప్పినప్పుడు విద్యార్థి తన విధానాన్నే అనుసరించాలని భావించకుండా అతని పంథాను గౌరవించాలి. ఉదాహరణకు గణితంలో ఒక సమస్యను ఉపాధ్యాయుడు పరిష్కరించి ఇచ్చాడనుకుందాం. దానిని విద్యార్థులు తమకు తోచిన వివిధ మార్గాల్లో పరిష్కరించే స్వేచ్ఛను ఇవ్వాలి. అంతే తప్ప తాను చెప్పిన విధానంలోనే పరిష్కరించాలని భావించరాదు. ఇంకా చెప్పాలంటే ఉపాధ్యాయుడు విద్యార్థుల మధ్య తిరుగుతూ ఎవరెవరు ఏయే పద్ధతిలో ఆ సమస్యను పరిష్కరిస్తున్నారో తెలుసుకుంటుండాలి. తప్పొప్పులు ఉంటే సరిదిద్ది ఆ పద్ధతిని కొనసాగించడం ద్వారా సమస్యను ఎలా సాధించవచ్చో వివరించాలి. అదే సమయంలో వివిధ ఆర్థిక, సామాజిక నేపథ్యాలు గల విద్యార్థుల మానసిక సమస్యలను అర్థం చేసుకొని, ఆ దృష్ట్యా పాఠం చెప్పే విధానంలో కొద్దిగా మార్పులు చేసుకొని వారికి అర్థమయ్యేలా చూడాలి. ఈ పద్ధతిలో బోధన కొనసాగించినందువల్ల ఉపాధ్యాయుడు, విద్యార్థికి ఉత్తేజం కలుగుతుంది. బోధన ఫలప్రదమై ఆశించిన లక్ష్యాలు సిద్ధిస్తాయి.

# రెండవ పాఠం

ఉపాధ్యాయుడు నిత్యం రెండు సవాళ్ళను ఎదుర్కొంటాడు. ఈ రెండు సవాళ్లు ఎదుర్కొనకల్గినప్పుడే ఉపాధ్యాయుడు తన వృత్తిలో నిలబడకల్గుతాడు.

మొదట పిల్లలను అర్థం చేసుకోవటం

రెండవది కంటెంట్ నర్థం చేసుకోవటం... ఇవే ఆ రెండు సవాళ్లు.

ఈ వృత్తిలోకి వచ్చాక నేను 60 ఏళ్లుగా చదువుతున్నాను. ఇప్పటికీ 2 లేక 3 గంటలు చదువుకొని క్లాసుకు వెళ్లతా. నేను నిత్యం చదువుకోటాన్ని చూసి నా జీవిత భాగస్వామి లక్ష్మీభాయి ఇలా అన్నది. నువ్వు ఇంత మొద్దువా అని అడిగింది? విద్యార్థులందరికీ ఒకటే టెక్ట్స బుక్. టీచర్‌కు అనేక టెక్ట్స బుక్స్ ఉంటాయి. తన అనుభవాలను నెమరువేసుకొని సందర్భాన్ని బట్టి, సమయాన్ని బట్టి  ఒక్కొక్క అంశంపై ఒక్కొక్క రకంగా వ్యక్తీకరిస్తాడు. అంశం ఒకటే అయినప్పటికీ ఆ అంశంపై వచ్చిన పుస్తకాలను గ్రంథాలయాల్లో చదివేవాడ్ని. ఒక్కొక్క గ్రంథకర్త ఎలా చెప్పారో అధ్యయనం చేశాను. అతను తన అనుభవాలను ఏ విధంగా వ్యక్తం చేసాడో తెలుస్తుంది. అదే విధంగా అతని అధ్యయనానికి, నా అధ్యయనానికి ఉన్న తేడా ఏమిటో తెలుసుకున్నాను.

ఉపాధ్యాయుడు ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క మెట్టు ఎక్కుతాడు. ఆ మెట్లు ఎలా ఎక్కుతాడంటే పిల్లలలో  చైతన్యాన్ని రగిలిస్తాడు. వారి చైతన్యంతో ఉపాధ్యాయుడు వెలుగొందుతాడు. అదే మాదిరిగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయుడు ఎదుగుతూ ఒక్కొక్క బ్యాచ్ భుజాలపై కూర్చుంటాడు. ఆ భుజాలపై కూర్చుని బోధించిన అంశాన్ని, తన పిల్లలను, తనను చూసుకుంటాడు. ఈ మూడు రూపాలను కలిపితే అది ఉపాధ్యాయుని ప్రిపరేషన్ అవుతుంది. కాబట్టే ఉపాధ్యాయుడికి దినదినం ఎదిగే అవకాశం ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని చదువు చెప్పే అలవాటు నాకబ్బింది. కాబట్టి, ఇప్పటికీ ఏదైనా మీటింగ్‌కు వెళ్లినా, సమావేశాలకు వెళ్లినా ప్రిపరేషన్ లేకుండా నోరు తెరిచే ప్రయత్నం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Pradhamikam**

* * *